నూతనోత్సాహం

జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో ప్రజలు సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలను, తదితర ప్రముఖులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ కార్యదర్శి, ఇండియా టునీసా ట్రేడ్ కౌన్సిల్ ట్రేడ్ కమిషనర్, ఎన్.ఎస్.ఐ గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ నవాబ్ షేక్ ఇబ్రహీం, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్

- బంజారాహిల్స్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి)



తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసిన టీడీపీ సీనియర్ నాయకుడు కాసరనేని కిషోర్ కుమార్

- పంజాగుట్ట, జనవరి1(ఆంధ్రజ్యోతి)



నూతన సంవత్సర సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

- బంజారాహిల్స్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి)



ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను సోమవారం మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సంజీవ, కృష్ణ కుమార్, తెలంగాణ టెలివిజన్ టెక్నీషియన్స్, డిజిటల్ మీడియా వర్కర్స్ యూనియన్ సభ్యులు వేర్వేరుగా కలిశారు.

- ఎర్రగడ్డ, బంజారాహిల్స్, జనవరి 1(ఆంధ్రజ్యోతి)



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి అభినందిస్తున్న కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవి గౌడ్, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ మోసిన్ ఖురేషి, నాయకులు నరేందర్, తదితరులు

- ఎర్రగడ్డ, జనవరి 1(ఆంధ్రజ్యోతి)



మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్‌తో రవి గౌడ్, మహమ్మద్ షఫీ తదితరులు

- ఎర్రగడ్డ, జనవరి 1(ఆంధ్రజ్యోతి)



రాష్ట్ర టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్ గౌడ్‌కుతో టీడీపీ నాయకులు నర్సింహులు, ప్రదీప్‌గౌడ్, గోవింద్, తదితరులు

- బంజారాహిల్స్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి)



ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం మాజీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబును ఏపీఎన్‌జీవో హైదరాబాద్ మీడియా ఆర్గనైజర్ గాలి విజయకుమార్ సోమవారం విజయవాడలో కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో తాజా రాజకీయ పరిణామాలపై కాసేపు చర్చించారు.

-హైదరాబాద్ సిటీ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి)



జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయంలో భక్తుల సందడి



ఎన్టీఆర్ గార్డెన్‌లో సందర్శకుల సందడి



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం వద్ద పర్యాటకులు

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ఎర్రగడ్డ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్త సంవత్సరం వేళ దేవాలయాలు, చర్చిలకు భక్తులు పోటెత్తారు. పర్యటక ప్రదేశాలు జనంతో కిటకిటలాడాయి. పలు దేవాలయాల్లో తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎర్రగడ్డ శ్రీ విజయలక్ష్మీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.జనార్ధన్, కోశాధికారి ఎన్వీ రెడ్డి, మేనేజర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రార్థనలు

ఖైరతాబాద్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ అన్ని చర్చిలలో క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు చేశారు. ఆసియా ఖండంలోనే లూథరన్ చర్చిల్లో పెద్దదైన లక్డీకాపూల్ లూథరన్ చర్చిలో, ఖైరతాబాద్ చౌరస్తా సమీపంలోని ఎల్‌ఈఎఫ్ చర్చి, చింతలబస్తీలోని ఆరోగ్యమాత చర్చిలో, ఖైరతాబాద్ మారుతీనగర్‌లోని దమస్కస్ చర్చిలో, చింతలబస్తీలోని చర్చిల్లో ప్రపంచ వ్యాప్తంగా శాంతి నెలకొనాలని, కొత్త సంవత్సరంలో ఏసు రక్షకుడిగా అందరినీ కాపాడాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎల్‌ఈఎఫ్ చర్చిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఇందులో మత పెద్దలు శాంతి సందేశం ఇచ్చారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

సనత్‌నగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సనత్‌నగర్ మోడల్ కాలనీలో శ్రీ త్యాగరాజ స్వామి అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులతో ఆరాధన, గానకచేరి, నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ అధ్యక్షుడు బుచ్చిబాబు మాట్లాడుతూ పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయం అంటే ఏమిటో తెలియజేయాలని సూచించారు. పెద్దలను, ఎదుటి వారిని గౌరవించడం నేర్పించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎస్‌టీ శాయితోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

హిల్స్ రోడ్లపై ట్రాఫిక్ జాం

బంజారాహిల్స్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జనవరి 1న ప్రతి సారి భక్తులు ఆలయాలకు పోటెత్తుతుంటారు. అయితే, ట్రాఫిక్ పోలీసులు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రతి యేటా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయి. సోమవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. హిల్స్ రోడ్లపై వాహనాలు నత్తనడక నడిచాయి. పెద్దమ్మ తల్లి ఆలయంలో పార్కింగ్ ప్రాంతాలు వాహనాలతో నిండిపోయాయి. దీంతో భక్తులు ఆలయం చుట్టూ ఉన్న కాలనీలు, ప్రధాన రోడ్లకు పక్కన వాహనాలను పార్కింగ్ చేసి దర్శనానికి వెళ్లారు. అసలే రద్దీ ప్రాంతం ఆలయాలకు వచ్చే వారి రాకపోకలు, అక్రమ పార్కింగ్‌లతో వాహనాలు నెమ్మదిగా నడిచాయి. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 36 నుంచి మాదాపూర్‌కు వెళ్లేందుకు గంటకు పైగా సమయం పట్టిందంటే అతిశయోక్తి కాదు. అలాగే జగన్నాథ స్వామి దేవాలయం చుట్టూ ఉన్న రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. ప్రతి యేటా భక్తులు వస్తారు కాబట్టి అందుకు తగ్గట్టు ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేయకపోవడంపై విమర్శలు తలెత్తుతున్నాయి

ఖైరతాబాద్‌లో...

ఖైరతాబాద్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పర్యాటక ప్రాంతాలకు పెద్ద ఎత్తున సందర్శకులు రావడం, ట్రాఫిక్ పోలీసులు పలు ప్రాంతాల్లో సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌లుగా తీర్చిదిద్దడం కోసం ట్రయల్స్ నిర్వహించడంతో చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం అయ్యింది. ఎన్టీఆర్ మార్గం, ఖైరతాబాద్ చౌరస్తా, మింట్ కాంపౌండ్, ఎక్‌బాల్‌మినార్, కంట్రోల్‌రూం తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం కావడంతో ఆ ప్రభావం మాసాబ్‌ట్యాంక్, పంజాగుట్ట తదితర ప్రాంతాలకు చేరింది. దీంతో ట్రాఫిక్‌ను నిలువరించేందుకు పోలీసులు తంటాలు పడాల్సివచ్చింది. సెలవు రోజు అయినా ట్రాఫిక్ పెద్ద ఎత్తున జాం కావడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ పోలీసులు డైవర్షన్‌లను ఇతర వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతున్నారు.



ఎల్‌ఈఎఫ్ చర్చిలో భక్తులతో ప్రార్థనలు చేయిస్తున్న మత పెద్దలు



బంజారాహిల్స్‌లో ట్రాఫిక్ రద్దీ



హరే కృష్ణ మూవ్‌మెంట్ దేవాలయంలో క్యూలో భక్తులు



నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు



ఆరాధనోత్సవంలో చిన్నారులు

విద్యుత్ సంస్థల అభివృద్ధిలో భాగస్వాములవుదాం

● **టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ**

హైదరాబాద్ సిటీ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇంజనీర్లు, ఉద్యోగులు, సిబ్బంది అంతా కలిసి కట్టుగా పనిచేద్దాం... విద్యుత్ సంస్థల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డైరెక్టర్లు, ఉన్నతాధికారులు, యూనియన్ అసోషియేషన్ల నేతలు ఖైరతాబాద్ ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సీఎండీకి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగులంతా పనిచేస్తూ సంస్థ విజయాల్లో భాగస్వామ్యం కావాలన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు టి.శ్రీనివాస్, కె.రాములు, సీహెచ్.మదన్ మోహన్‌రావు, జి.పర్వతం, ఎస్.స్వామి రెడ్డిలు పాల్గొన్నారు.

సీఎండీకి విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్..

విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య ఆధ్వర్యంలో సీఎండీ ముషారఫ్ ఫారూఖీకి అసోసియేషన్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ కంపెనీ అధ్యక్షుడు డి.వీరస్వామి, సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రటరీ పి.అనిల్, వి.పరమేష్, మురళయ్య, హరీష్‌కుమార్, జానయ్య. బి.శ్రీనివాస్, నాగరాజు, తేజశ్విని పాల్గొన్నారు.



టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీకి శుభాకాంక్షలు చెబుతున్న విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య, నాయకులు

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

సాహితీ వేత్తలకు సన్మానం

పంజాగుట్ట, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వి.డి రాజగోపాల్ అధ్యక్షతన సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన కవి సమ్మేళనం, ప్రముఖ సాహితీవేత్తలకు సన్మానాలు, పుస్తకావిష్కరణలు ఆకట్టుకున్నాయి. అభినవ ఘంటసాల శరత్ చంద్ర, తదితరులు వీనుల విందైన సంగీతం, కవి సమ్మేళనం ఆహుతులను మైమరిపించాయి. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పర్వతీశంకు సాహిత్య సేవా వరిష్ఠ, ప్రముఖ సినీగేయ రచయిత వడ్డేపల్లి కృష్ణకు గేయ రత్న, టీవీ న్యూస్ రీడర్ స్వప్నను పాత్రికేయ శిరోమణి బిరుదులతో సన్మానించారు. రచయిత డాక్టర్ వి.డి.రాజగోపాల్ రచించిన అక్షరాలు అవే... భావాలు ఎన్నో!, అరవా రవీంద్ర బాబు రచించిన మణి చంద్రికలు, కొప్పుల ప్రసాద్ రచించిన శూన్యపు మనసులో చిగుర్లు, గద్వాల సోమన్న రాసిన ముద్ద మందారాలు, ఎం.లోకనాథం రాసిన లోకహిత శతకం పుస్తకాలను ఎస్వీ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్, సాహితీవేత్త రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, కళారత్న బిక్కి కృష్ణ, తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వి.ఎస్. రావు, కార్యదర్శి నాగరాజ్,రవీంద్ర బాబు, శంకర్, మహ్మద్ రఫీ, పీఎంకే గాంధీ, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ ఓలేటి పార్వతీశంను బిరుదుతో సత్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, వి.డి రాజగోపాల్, నిర్వాహకులు

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతల పంపిణీ ప్రారంభం

ఖైరతాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో పూజింపబడ్డ అక్షింతలు ఖైరతాబాద్‌లో ఇంటింటికీ పంపిణీ చేయడం ప్రారంభమైంది. బస్తీల వారీగా ఏర్పడ్డ కమిటీ ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి అక్షింతలతో పాటు అయోధ్య రామాలయం ఫొటో, కర పత్రం అందించి 22వ తేదీన జరిగే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించాలని, సాయంత్రం ప్రతి ఇంటి ముందు 5 దీపాలను వెలిగించాలని సూచిస్తున్నారు. సోమవారం ఖైరతాబాద్ ఏడుగుళ్ల దేవాలయం నుండి చింతలబస్తీ, వీర్‌నగర్, తుమ్మలబస్తీలకు చెందిన అక్షింతల కలశాలను పూజలు నిర్వహించి పల్లకీలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా జై శ్రీరాం నినాదాలు మిన్నంటాయి. ఇందులో ప్రతినిధులు గౌతవ్ చందన్, కాంతి, మహేష్ యాదవ్, కొమ్ముల అజయ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.



ఏడుగుళ్ల దేవాలయంలో అక్షింతల కలశాలకు పూజలు నిర్వహించిన దృశ్యం

సీనియర్ల సలహాలు ప్రభుత్వానికి ఉపయోగపడుతాయి

● **వర్రె వెంకటేశ్వర్లు**

బంజారాహిల్స్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): సీనియర్ల సలహాలు ప్రభుత్వాన్ని సాఫీగా నడిపించడానికి ఉపయోగపడుతాయని ఉమ్మడి రాష్ట్ర సమాచార మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కె.జానారెడ్డిని సోమవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మాట్లాడుతూ పాలనలో అనుభవం ఉన్న జానారెడ్డి లాంటి వారి సలహాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉపయోగపడుతాయని అన్నారు.



జానారెడ్డిని కలిసిన వెంకటేశ్వర్లు



సీడీని ఆవిష్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు

'తెలుగు సినిమాకు జేజేలు' సీడీ ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇట్క్లా సంస్థ నిర్వాహకులు డా. కే.ధర్మారావు రచించిన 91 వసంతాల తెలుగు సినిమాకు జేజేలు గేయరూపక సీడీని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఇటీవల తన నివాసంలో ఆవిష్కరించారు. తొలి సీడీని నిర్మాత రామసత్యనారాయణకు అందజేశారు. పీవీఎస్.ప్రసాదరావు, కమలప్రసాదరావు, డా.భాస్కర్‌రెడ్డి, డా. విజయకుమార్, ప్రసాద్ సూపరనేని పాల్గొన్నారు.

మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కోసం ఎన్‌జీఆర్ఐ ఒప్పందం

ఉప్పల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కోసం జియోఫిజికల్ స్టడీని నిర్వహించేందుకు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ)తో జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) రూ.99.73 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. కోల్‌కతాలోని జీఎస్ఐ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఎంఓయూ చేసుకున్నట్లు ఒక ప్రకటనలో ఎన్‌జీఆర్ఐ వెల్లడించింది. ఇప్పటికే భౌగోళిక పరిశోధన, ఖనిజాల అన్వేషణలో పురోగతి సాధించినట్లు పేర్కొంది. జీఎస్ఐ డైరెక్టర్ జనార్ధన్ ప్రసాద్, ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డా.ప్రకాష్ కుమార్ నేతృత్వంలో మినరల్ ఎక్స్‌ప్లోరేష్ ఆవిష్కృతం అయిందని వివరించింది. ఇరు సంస్థల మధ్య రాజస్థాన్ నుంచి మధ్యప్రదేశ్ వరకు 700 కిలోమీటర్ల మేర విస్తరించినట్లు జనార్ధన్ ప్రసాద్, ప్రకాష్ కుమార్ తెలిపారు. గుప్త ఖనిజ సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్ట్ అమలు చేసే బాధ్యతను ప్రధాన శాస్త్రవేత్త డా.ప్రశాంత కెప్రా, ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్త డా.బిస్వజిత్ మండల్ బృందానికి అప్పగించారు.

జీవితంపై విరక్తి చెంది వృద్ధుడి ఆత్మహత్య

దిల్‌సుఖ్‌నగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మానసికంగా కుంగుబాటుకు గురైన ఓ వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. సరూర్‌నగర్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కర్మన్‌ఘాట్‌లోని మాధవరం సెరెనిటీ అపార్ట్‌మెంట్ బి బ్లాక్ ఫ్లాట్ నెం.514లో పారేపల్లి మురళీకృష్ణ (హెచ్‌డీఎఫ్‌సీ ఉద్యోగి) కుటుంబం మూడేళ్లుగా నివాసముంటుంది. ఆయన తండ్రి వెంకటేశ్వర్లు (74) కొద్దికాలంగా మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. ఇటీవల సోదరులు, వదినలు మరణించడంతో తాను ఒంటరినైపోయానని ఆందోళన చెందుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి 8.30 గంటల సమయంలో ఇంట్లో వారికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. కొద్దిసేపటి తరువాత ఐదో అంతస్థు నుంచి కింద పడ్డాడు. తలకు గాయం కావడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. కుటుంబసభ్యులు స్థానికుల సహాయంతో 108కు సమాచారమిచ్చారు. వారొచ్చి వెంకటేశ్వర్లును పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. సరూర్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వెంకటేశ్వర్లు కుటుంబసభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.



యాగంలో పాల్గొన్న స్థానికులు

ఘనంగా విశ్వకల్యాణ మహోత్సవం

రాంగోపాల్‌పేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): విశ్వ సృష్టికర్త, విశ్వవిరాట్ విశ్వకర్మ పరమేశ్వరుల విశిష్టతను విశ్వవ్యాప్తం చేయాలన్న దృఢ సంకల్పంతో గిన్నిస్ బుక్ రికార్డ్ గ్రహీత, శాంతికృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శాంతికృష్ణ ఆచార్యులు అధ్వర్యంలో సోమవారం సికింద్రాబాద్ సోమసుదరం వీధిలోని విశ్వకర్మ సంఘ భవనంలో విశ్వకల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. శాంతి కృష్ణ మాట్లాడుతూ.... పంచవేదాల సారాంశ ఆధారం, సమస్త మానవాళితోపాటు సృష్టిలోని అన్ని జీవరాశులను, నిర్జీవ రాశులను, పంచభూతాలను, సమస్త దేవతలను, అండ, పిండ, అఖిలాండకోటి బ్రహ్మాండాన్నం తయూ సృష్టించిన విరాట్ విశ్వకర్మ పరమేశ్వరులు అని, ఈ సత్యతత్వాన్ని ప్రపంచంలోని అన్ని జాతులు, అన్ని మతాలవారు తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ హోమ కార్యక్రమంలో సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, కవిత, వినోద్ కుమార్, పద్మావతి, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



అయోధ్య రామాలయం అక్షింతలను ఇంటింటికీ పంచుతున్న రామభక్తులు రాయల్‌కుమార్, బి.ఎస్.శ్రీనివాస్

బోయిన్‌పల్లికి చేరిన అయోధ్య రామాలయం అక్షింతలు

బోయిన్‌పల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ప్రతి కుటుంబానికి అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షింతలను చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు బోయిన్‌పల్లి రామభక్తులు రాయల్‌కుమార్, బీజేపీ నాయకుడు బి.ఎస్.శ్రీనివాస్ తెలిపారు. అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షింతలు సోమవారం బోయిన్‌పల్లికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా స్థానిక రామాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలలో అక్షింతలకు స్థానికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు వాటిని పంపిణీ చేసి, ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంచిపెట్టారు. కార్యక్రమంలో బట్టు శంకర్, సునీత, ఏకాంబరం, నారాయణ, సంతోష్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ జన్మభూమి కలశంతో సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ మాజీ డైరెక్టర్ జీవీ.బాల్‌రాజు

శివాలయంలో ప్రత్యేక పూజలు

తిరుమలగిరి జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : శ్రీరామ జన్మభూమి కలశంతో సోమవారం బొల్లారంలో సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ మాజీ డైరెక్టర్ జీవీ.బాల్‌రాజు ఊరేగించారు. వేణుగోపాల స్వామి దేవాలయం, శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆంజనేయస్వామి దేవాలయం మాజీ ఛైర్మన్ జీవీ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది వృద్ధుడి ఆత్మహత్య



వెంకటేశ్వర్లు (ఫైల్)

దిల్‌సుఖ్‌నగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మానసికంగా కుంగుబాటుకు గురైన ఓ వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. సరూర్‌నగర్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కర్మన్‌ఘాట్‌లోని మాధవరం సెరెనిటీ అపార్ట్‌మెంట్ బి బ్లాక్ ఫ్లాట్ నెం.514లో పారేపల్లి మురళీకృష్ణ (హెచ్‌డీఎఫ్‌సీ ఉద్యోగి) కుటుంబం మూడేళ్లుగా నివాసముంటుంది. ఆయన తండ్రి వెంకటేశ్వర్లు (74) కొద్దికాలంగా మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. ఇటీవల సోదరులు, వదినలు మరణించడంతో తాను ఒంటరినైపోయానని ఆందోళన చెందుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి 8.30 గంటల సమయంలో ఇంట్లోవారికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. కొద్దిసేపటి తరువాత ఐదో అంతస్థు నుంచి కిందపడ్డాడు. తలకు గాయం కావడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. కుటుంబసభ్యులు, స్థానికుల సహాయంతో 108కు సమాచారమిచ్చారు. వారొచ్చి వెంకటేశ్వర్లును పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు వెల్లడించారు. సరూర్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వెంకటేశ్వర్లు కుటుంబసభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

రైలు కింద పడి ఆత్మాహత్యాయత్నం.. ఆస్పత్రిలో మృతి



కిషన్ (ఫైల్)

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : తాగుడికి బానిసై ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మాహత్యాయత్నానికి పాల్పడి, అనంతరం ఆస్పత్రిలో మరణించిన ఘటన ఘట్‌కేసర్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సి.కిషన్ (67) ఘట్‌కేసర్ ప్రాంతంలో ఉంటున్నాడు. తాగుడికి బానిసై పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ ఆదివారం మధ్యరాత్రి ఘట్‌కేసర్-చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మాహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గాయపడిన కిషన్‌ను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్పించగా, తెల్లవారుజామున మృతి చెందాడు.



బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంకురార్పణ నిర్వహిస్తున్న వేదపండితులు

స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అల్వాల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): అల్వాల్‌లోని పురాతన దేవాస్థానమైన శ్రీ గుండం బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించారు. మృత్సంగ్రహణము, అంకురార్పణ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మాధవాచార్యులు, ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులులతో పాటు పరాంకుశం వంశస్థులు పాల్గొన్నారు.

సందడిగా ఆలయాలు, చర్చిలు..



భక్తులతో కిటకిటలాడుతున్న తాడ్‌బన్ హనుమాన్ దేవాలయం



దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ తదితరులు



సికింద్రాబాద్‌లోని గణేష్ దేవాలయంలో భక్తుల సందడి

న్యూ ఇయర్ జోష్



సికింద్రాబాద్ సెయింట్ మేరీ చర్చిలో..



ప్రార్థన చేస్తున్న యువతి

సికింద్రాబాద్, సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్‌లో నూతన సంవత్సర వేడుకలు జోష్‌గా జరిగాయి. సీతాఫల్‌మండి, వారాసిగూడ, చిలకలగూడ, మైలార్‌గడ్డ, నామాలగుండు తదితర ప్రాంతాల్లో రాత్రి 12గంటలకు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రధానకూడళ్లతో పాటు అపార్ట్‌మెంట్, ఇళ్లల్లో, కాలనీల్లో పలువురు కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయం పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నామాలగుండు కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, సీతాఫల్‌మండి రామాలయం, నామాలగుండు వీరాంజనేయస్వామి ఆలయం, చిలకలగూడ బాలాంజనేయస్వామి ఆలయం, బ్రాహ్మణబస్తీలోని విజయగణపతి ఆలయంతో పాటు పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలను చేశారు.

\- బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి)



గవర్నర్ తమిళిసైకు శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంట రాజుసాగర్, సికింద్రాబాద్ ఉపాధ్యక్షుడు అనంత కృష్ణారావు తదితరులు

\- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

'పౌరులుగా బాధ్యత నిర్వర్తించాలి'

బోయిన్‌పల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర ప్రజలకు చేరువయ్యేందుకు ప్రభుత్వం చేపట్టిన అతి పెద్ద కార్యక్రమమని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేసే క్రమంలో ప్రభుత్వ పథకాలను వివరించడంతోపాటు వివిధ పథకాలకు కొత్త లబ్ధిదారులను ఎన్‌రోల్ చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను భాగస్వాములను చేస్తూ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారన్నారు.



వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభిస్తున్న జంపన్న ప్రతాప్‌తో నిర్వాహకులు

ఈ క్రమంలో సోమవారం బోయిన్‌పల్లి సంజీవయ్యకాలనీ కమ్యూనిటీ హాలులో బోయిన్‌పల్లి పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ టీబీ సెంటర్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఆధార్ కేంద్రంతో పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు రుణాలకు సంబంధించిన ప్రత్యేక ఏర్పాటు చేసిన స్టాళ్లకు విశేష స్పందన వచ్చింది. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, పంజాబ్ నేషనల్ బ్యాంకు సర్కిల్ డీజీఎం ఎన్‌బీఎస్‌పీరెడ్డి, ఏజీఎం బి.నరేష్ కుమార్‌లతో కలిసి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ స్పోక్ పర్సన్ బి.ఎస్.శ్రీనివాస్, యాత్ర కో-ఆర్డినేటర్ బోయినపల్లి బ్రాంచ్ మేనేజర్ బి.గిరిజారాణి, స్థానికులు అశోక్, ముఖేష్, రామారావు, క్రాంతి, సంతోష్, వర కుమార్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సీపీఐ (ఎంఎల్) కేంద్ర కమిటీ కార్యదర్శిగా ప్రభాకర్



మల్లేపూల ప్రభాకర్

జవహర్‌నగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సీపీఐ (ఎంఎల్) కేంద్ర కమిటీ కార్యదర్శిగా మల్లేపూల ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ తెలిపారు. 2023, డిసెంబర్ 30, 31 రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ ప్లీనరీ సమావేశాలు అధ్యక్షుడు చిట్టిబాబు అధ్యక్షతన జరిగాయి. నవంబర్ 26న హైదరాబాద్‌లో జరిగిన సమావేశాల్లో సీపీఐ (ఎంఎల్) ప్రతిఘటన, సీపీఐ (ఎంఎల్) రాంచంద్రన్, సీపీఐ (ఎంఎల్) క్రాంతి మూడు కమిటీలు కేంద్ర కమిటీలో పార్టీ నిర్మాణం క్రింద ఐక్యం అయినాయని గుర్తు చేశారు. అమరవీరులైన చంద్ర పుల్లారెడ్డి, చార్ మజూందర్, పొట్ల రామ్‌నర్సయ్య, నీలం రామ్‌చంద్రయ్య, మధుసూదన్ వినోద్‌తో పాటు పలువురికి నివాళులర్పించినట్లు తెలిపారు.



కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ చర్లపల్లి ఐఓసీఎల్ వద్ద నిరసన చేస్తున్న ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్లు

చర్లపల్లి ఆయిల్ కంపెనీల వద్ద ట్యాంకర్ యజమానుల నిరసన

కుషాయిగూడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రవాణా చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా నిర్వహించిన నిరసన ప్రదర్శనలో భాగంగా సోమవారం చర్లపల్లిలో ఆయిల్ ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్లు నిరసన చేపట్టారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదానికి కారణమైన సదరు వాహన డ్రైవర్‌కు రూ.10 లక్షలు జరిమానా విధించాలనే నిర్ణయాన్ని వారు వ్యతిరేకించారు. అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల్లో డ్రైవర్లను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని వారు పేర్కొన్నారు. రవాణా చట్టాలను సమీక్షించాలనే తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించబోమని, పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. నిరసన ప్రదర్శనలో యూనియన్ నాయకులు నవీన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అశోక్ గౌడ్, చెన్నారెడ్డి, జైపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, డి.మల్లేష్, మహేందర్ రెడ్డి, కోటిరెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ శిల్పారామంలో నృత్యాలు చేస్తున్న కళాకారులు

అలరించిన కూచిపూడి నృత్యం

ఉప్పల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్ మినీ శిల్పారామంలో నూతన సంవత్సర పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నిర్మల విశ్వేశ్వర్‌రావు శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. మూషికవాహన, సకల దేవత ప్రార్థన, వేడుకుందామా అన్నమాచార్య కీర్తనలు, సనాతాన ధర్మరామ అంశాలపై చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సాహితి, పర్ణిక,హాసిని, నిశిత, చార్వి, యశస్వి, అక్షిత, వర్షిక, దుర్గ, దిత్య, నిత్య, తుషాలి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



జానారెడ్డిని కలిసిన వెంకటేశ్వర్లు

సీనియర్ల సలహాలు పభుత్వానికిఉపయోగపడుతాయి

● వర్రె వెంకటేశ్వర్లు

బంజారాహిల్స్, జనవరి 1(ఆంధ్రజ్యోతి): సీనియర్ల సలహాలు ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాల పాటు సాఫీగా నడిపించడానికి ఉపయోగపడుతాయని ఉమ్మడి రాష్ట్ర సమాచార మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కె.జానారెడ్డిని సోమవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మాట్లాడుతూ పాలనలో అనుభవం ఉన్న జానారెడ్డి లాంటి వారి సలహాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉపయోగపడుతాయని అన్నారు.

విద్యుత్ సంస్థల అభివృద్ధిలో భాగస్వాములవుదాం

● టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

హైదరాబాద్ సిటీ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇంజనీర్లు, ఉద్యోగులు, సిబ్బంది అంతా కలిసి కట్టుగా పనిచేద్దాం... విద్యుత్ సంస్థల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డైరెక్టర్లు, ఉన్నతాధికారులు, యూనియన్ అసోసియేషన్ల నేతలు ఖైరతాబాద్ ఎస్పీడీసీఎల్ ప్రధానకార్యాలయంలో సీఎండీకి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగులంతా పనిచేస్తూ సంస్థ విజయాల్లో భాగస్వామ్యం కావాలన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు టి.శ్రీనివాస్, కె.రాములు, సీహెచ్.మదన్ మోహన్‌రావు, జి.పర్వతం, ఎస్.స్వామి రెడ్డిలు పాల్గొన్నారు.



టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీకి శుభాకాంక్షలు చెబుతున్న విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య, నాయకులు

సీఎండీకి విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్..

విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య ఆధ్వర్యంలో సీఎండీ ముషారఫ్ ఫారూఖీకి అసోసియేషన్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ కంపెనీ అధ్యక్షుడు డి.వీరస్వామి, సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రటరీ పి.అనిల్, వి.పరమేష్, మురళయ్య, హరీష్‌కుమార్, జానయ్య. బి.శ్రీనివాస్, నాగరాజు, తేజస్విని పాల్గొన్నారు.



క్యాలెండరు ఆవిష్కరిస్తున్న జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌తదితరులు

రైల్వే ఇంజనీర్ల సంఘం క్యాలెండరు ఆవిష్కరణ

హైదరాబాద్ సిటీ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): దక్షిణమధ్య రైల్వే ఇంజనీర్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండరును జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమవారం రైల్‌నిలయంలో జీఎంను అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు దీకొండ పద్మనాభం, ప్రధాన కార్యదర్శి వై.లోకేశ్వర్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, ఐలయ్య, ఎండీ బేగ్, సత్యనారాయణ, అమరేందర్, రవి, రమేశ్, మతీన్ తదితరులు పాల్గొన్నారు.



సీడీని ఆవిష్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

తెలుగు సినిమాకు జేజేలు సీడీ ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇట్క్లా సంస్థ నిర్వాహకులు డా. కే.ధర్మారావు రచించిన 91 వసంతాల తెలుగు సినిమాకు జేజేలు గేయరూపక సీడీని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఇటీవల తన నివాసంలో ఆవిష్కరించారు. తొలి సీడీని నిర్మాత రామసత్యనారాయణకు అందజేశారు. పీవీఎస్.ప్రసాదరావు, కమలప్రసాదరావు, డా.భాస్కర్‌రెడ్డి, డా.విజయకుమార్, ప్రసాద్ సూపరనేని పాల్గొన్నారు.



ఎంఓయూ పత్రాలు చూపిస్తున్న జీఎస్ఐ, ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్లు

మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కోసం ఎన్‌జీఆర్ఐ ఒప్పందం

ఉప్పల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కోసం జియోఫిజికల్ స్టడీని నిర్వహించేందుకు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ)తో జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) రూ.99.73 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. కోల్‌కతాలోని జీఎస్ఐ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఎంఓయూ చేసుకున్నట్లు ఒక ప్రకటనలో ఎన్‌జీఆర్ఐ వెల్లడించింది. ఇప్పటికే భౌగోళిక పరిశోధన, ఖనిజాల అన్వేషణలో పురోగతి సాధించినట్టు పేర్కొంది. జీఎస్ఐ డైరెక్టర్ జనార్ధన్ ప్రసాద్, ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డా.ప్రకాష్ కుమార్ నేతృత్వంలో మినరల్ ఎక్స్‌ప్లోరేష్ ఆవిష్కృతం అయిందని వివరించింది. ఇరు సంస్థల మధ్య రాజస్థాన్ నుంచి మధ్యప్రదేశ్ వరకు 700 కిలోమీటర్ల మేర విస్తరించినట్టు జనార్ధన్ ప్రసాద్, ప్రకాష్ కుమార్ తెలిపారు. గుప్త ఖనిజ సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్ట్ అమలు చేసే బాధ్యతను ప్రధాన శాస్త్రవేత్త డా.ప్రశాంత కెప్రా, ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్త డా.బిస్వజిత్ మండల్ బృందానికి అప్పగించారు.



చర్లపల్లి ఐజీ కాలనీలోని చర్చిలో క్రిస్మస్ కిట్‌లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తదితరులు

క్రిస్మస్ కిట్ల పంపిణీ

కుషాయిగూడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం చర్లపల్లి ఐజీ కాలనీలోని చర్చిలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ శ్రీనివాస్, వెంకటేష్, మౌలానా, సుబ్బన్న, నాగిళ్ల బాల్‌రెడ్డి, నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, ముత్యాలు, రాజుగౌడ్, వెంకట్ రెడ్డి, నజీర్, గోపి, పాండు ముదిరాజ్, సదానంద్, తన్వీన్, మహేష్, ఆనంద్, రహీం తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ శ్రీ పద్మావతీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. తన కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.